- కాలేజీ విద్యార్థికి 46 కోట్ల ఐటీ నోటీస్
- పీవీతోపాటు మరో ముగ్గురికి భారతరత్న ప్రదానం
- యూఎస్ఎస్‌డీ కాల్ ఫార్వర్డ్ సేవలకు చెల్లు
- భార్యను భూతం అనడం తప్పు కాదు
- మద్యం పాలసీ కేసులో ఆప్ మంత్రిపై విచారణ

..లోపలి పేజీల్లో


మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA


పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..


ఆదివారం SUNDAY 31.3.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 16 + 32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 16 + 32 Pages SUNDAY supplement

సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 276 ‖ వెల (Price) రూ.8.00

షష్ఠి | సూర్యోదయం: 6-11, సూర్యాస్తమయం: 6-29. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు ఫాల్గుణ మాసం కృష్ణ పక్షం
తిథి: షష్ఠి రాత్రి 9-31 వరకు. నక్షత్రం: జ్యేష్ఠ రాత్రి 10-56 వరకు. వర్జ్యం: లేదు. రాహుకాలం: సాయంత్రం 4-56 నుంచి సాయంత్రం 6-28 వరకు.
దుర్ముహూర్తం: సాయంత్రం 4-50 నుంచి సాయంత్రం 5-39 వరకు. అమృతకాలం: పగలు 1-49 నుంచి పగలు 3-28 వరకు. రేవతి కార్తె ఉదయం 7-49.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline






- పొలం ఎడారి.. రైతు గుండె తడారి



వరద కాలువలోకి నీటిని వదలాలని డిమాండ్ చేస్తూ శనివారం జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలకేంద్రం శివారులోని బ్రిడ్జిపై ధర్నా చేస్తున్న రైతులు

# కేసీఆర్ రైతు ఉద్యమం

## అన్నదాతకు అండగా నేడు పొలంబాట

### నాలుగెకరాలూ ఎండిపాయే

నేను 4ఎకరాలలో వరి ఏసిన. పంట చేతికొస్తదనుకుంటే నీళ్లు లేక మొత్తం ఎండిపాయే. సుమారు రూ. 2 లక్షలు పెట్టుబడి నష్టం అయింది. 3 బోర్లు ఏసినా ఒకటే పడింది. చెరువుల నీళ్లుంటేనే బోరు పోస్తది. చెరువుల నీరు లేక వరి పంట మొత్తం ఎండిపోయింది. కేసీఆర్ ప్రభుత్వంల కాల్వలు పారినయి.. చెరువులకు నీళ్లొచ్చినయి. కాంగ్రెస్ వచ్చినంక కాల్వల్లో నీళ్లు రాక చెరువులు ఎండినయి. పంటలు పోయినయి. ఎండిన పొలానికి పంటనష్టం అందజేసి ఆదుకోవాలి.

- భోగి వెంకటమల్లయ్య, రైతు, మల్కాపూర్, జనగామ

**నేడు**


రైతుల వద్దకు కేసీఆర్ › 11

12వ సారి ఢిల్లీకి రేవంత్


### కాంగ్రెస్ సర్కారుపై గులాబీ పోరుపతాక

### రాష్ట్రసాధన పోరాటాన్ని తలపించే కార్యాచరణ

### జనగామ, సూర్యాపేట, నల్లగొండ జిల్లాల రైతుల పొలాల వద్దకు కేసీఆర్

### సూర్యాపేటలో మీడియా సమావేశం

హైదరాబాద్, మార్చి 30 (నమస్తే తెలంగాణ): బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖర్‌రావు మరో ఉద్యమానికి పిడికిలెత్తారు. రైతుకు బాసటగా నిలిచేందుకు బయల్దేరారు. ఆదివారం జనగామ, సూర్యాపేట, నల్లగొండ జిల్లాల్లో పర్యటించి రైతుల సమస్యలు తెలుసుకోనున్నారు. తెలంగాణతో సహా దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల సుడిగుండంలో తిరుగుతుంటే కేసీఆర్ మాత్రం రైతుల కన్నీళ్లను తుడిచేందుకు వస్తున్నారు. బీఆర్ఎస్ ఉనికే లేకుండా చేస్తామని కాంగ్రెస్, బీజేపీ కంకణం కట్టుకొని ముందుకు సాగుతుంటే.. పంటపొలాల్లో గుండె చెదురుతున్న రైతుల్లో ధైర్యాన్ని నూరిపోసేందుకు కేసీఆర్ ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు. రైతు ఎజెండాయే తమ జెండా అని ముందుకు సాగుతున్నారు. అందులో భాగమే కేసీఆర్ పొలం బాట అని బీఆర్ఎస్ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. రైతన్నకు ధైర్యాన్ని ఇవ్వడం, ప్రభుత్వాన్ని మేల్కొల్పడమే ప్రతిపక్షంగా తమది › 11వ పేజీలో

### సాగు నీళ్ల కొరతతో ఎండుతున్న పంటలు

- అడుగంటిన భూగర్భజలాలు...
- నోళ్లు తెరిచిన జలవనరులు
- 20 లక్షల ఎకరాల్లో పంట నష్టం
- మరో నెలలో 10 లక్షల ఎకరాల్లో..
- ఎకరానికి 25వేల పెట్టుబడి నష్టం
- అప్పులపాలవుతున్న అన్నదాతలు
- కడుపు మండి పంటకు నిప్పు.. లేదంటే పశువులకు మేత
- సాగు నీళ్లపై చేతులెత్తేసిన కాంగ్రెస్
- కన్నెత్తి చూడని మంత్రులు

› 10



- కేకే ఇంట్లో సీఎం.. చీకట్లో చర్చలు

కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధమైన రాజ్యసభ సభ్యుడు కే కేశవరావు ఇంటికి సీఎం రేవంత్‌రెడ్డి శనివారం సాయంత్రం వెళ్లిన సమయంలో కరెంట్ పోయిన దృశ్యమిది. రాష్ట్రంలో కరెంట్ కోతలుండొద్దని, ప్రజలకు అంతరాయం లేకుండా విద్యుత్తు అందించాలని అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించిన కొన్ని గంటల్లోనే ఆయనకే విద్యుత్ కోత ఎదురుకావడం గమనార్హం. కేకేతో సీఎం చీకట్లోనే చర్చలు సాగిస్తుండగా.. కరెంట్‌ను పునరుద్ధరించేందుకు వచ్చిన టీఎస్ఎస్పీడీసీఎల్ సిబ్బందిని చిత్రంలో చూడవచ్చు; (ఇన్‌సెట్‌లో) కేకే నివాసంలో సీఎం రేవంత్ కారు

### కరెంటు కోతలు ఉండవద్దు

- కరెంట్ పోయిందన్న ఫిర్యాదులే రావొద్దు
- తాగునీటి కొరతను అధిగమించాలి
- వేసవికి ప్రత్యేక ప్రణాళిక తయారు చేసుకోవాలి
- అధికారులను ఆదేశించిన సీఎం రేవంత్



హైదరాబాద్, మార్చి 30 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో కరెంటు కోతలు ఉండొద్దని, ప్రజలకు అంతరాయం లేకుండా విద్యుత్‌ను అందించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తాగునీటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని, పంటలు ఎండిపోకుండా చూడాలని సూచించారు. విద్యుత్, తాగునీటిపై శనివారం సీఎం రేవంత్ › 7వ పేజీలో

### 9 చానళ్లకు కేటీఆర్ లీగల్ నోటీసులు

- పక్కా ప్రణాళికతో దుష్ప్రచారం
- మీడియా ముసుగులో కుట్రలు
- మాకు సంబంధం లేని అంశాల్లో మా పేరు, ఫొటోలు వాడుతున్నాయి
- చట్ట ప్రకారం శిక్ష ఎదుర్కోక తప్పదు
- పరువు నష్టం కేసులూ తప్పవు
- యూట్యూబ్ కూ నోటీసులు: కేటీఆర్


› 3

### పబ్లిక్ చార్జింగ్ పోర్టళ్లతో జాగ్రత్త › 8

ప్రజలకు కేంద్రప్రభుత్వం కీలక సూచన

### దక్షిణాదిపై వివక్ష

రూపాయి ఇచ్చే బీహార్‌కు కేంద్రం ఇస్తున్నది 7 రూపాయలు! › 8





మామిడి అశోక్‌పై కత్తితో దాడి చేస్తున్న శానబోయిన అశోక్ (వైట్ షర్ట్)

### బీఆర్ఎస్ నాయకుడిపై హత్యాయత్నం

వేట కత్తితో కాంగ్రెస్ నాయకుడి దాడి .. అడ్డుకోబోయిన భార్యకు కత్తిపోటు

ములుగు, మార్చి 30 (నమస్తేతెలంగాణ): బీఆర్ఎస్ నాయకుడిపై కాంగ్రెస్ పార్టీ నాయకుడు హత్యాయత్నం చేశాడు. ఈ ఘటన ములుగు జిల్లా ములుగు మండలం ఇంచర్ల గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. 'గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు శానబోయిన అశోక్ వ్యక్తిగత కక్ష పెంచుకుని మూడేండ్లుగా నాతో గొడవ పడుతున్నాడు. బీఆర్ఎస్‌లో నా ఎదుగుదలను చూసి జీర్ణించుకోలేకపోతున్నాడు. అధికారుల › 12వ పేజీలో

గత 3 నెలల్లో తెచ్చిన అప్పులు (రూ. కోట్లలో)

| | |
|---|---|
| Dec 23 | 1,400 |
| JAN 16 | 2,000 |
| JAN 23 | 1,000 |
| Feb 6 | 2,000 |
| Feb 13 | 1,000 |
| MAR 5 | 2,000 |
| MAR 12 | 2,000 |
| MAR 19 | 2,000 |
| MAR 26 | 1,700 |
| హడ్కోనుంచి | 3,000 |



### 3 నెలల్లోనే 18,100 కోట్ల అప్పు

- ఇదీ రేవంత్ సర్కారు అప్పుల చిట్టా
- రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందంటూనే ఇబ్బడి ముబ్బడిగా రుణాల సమీకరణ
- అయినా 'రైతుబంధు'కు గ్రహణం
- 'మహాలక్ష్మి'కి నిధులు నామమాత్రం

› 7

### పీఆర్సీ బకాయిలు 750 కోట్లు

- ఇన్సూరెన్స్, మెడికల్ బిల్లులూ పెండింగ్‌లోనే
- అల్లాడిపోతున్న ప్రభుత్వ ఉద్యోగులు

› 7

### బిల్లుల కోసం బాధితుల చక్కర్లు

- ఆర్థిక సంవత్సరం చివరిరోజు పడిగాపులు

› 7

# కోమటిరెడ్డే కాంగ్రెస్ షిండే

బీజేపీ అధిష్ఠానంతో టచ్‌లో ఆరుగురు మంత్రులు

గేట్లుఎత్తితే 48 గంటల్లో కాంగ్రెస్ సర్కారు ఢమాల్



## ఆయనే స్వయంగా గడ్కరీతో చెప్పారు.. ఇది వాస్తవం

- మా వద్ద సీఎం రేవంత్‌రెడ్డి అక్రమ వసూళ్ల చిట్టా
- ఆర్-ట్యాక్స్ పేరిట ఇప్పటికే రూ.3 వేల కోట్లు వసూలు
- బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి సంచలన ఆరోపణలు

బీజేపీ ఎమ్మెల్యేలను ముట్టుకునే సాహసం చేయవద్దు. మా ఎమ్మెల్యేల్లో ఒక్కరిని ముట్టుకుంటే బిడ్డా.. 48 గంటల్లో నీ ప్రభుత్వం కూలిపోతుంది. మేం హుందాగా ఉన్నాం. ప్రజల తీర్పును గౌరవించి గమ్మున ఉన్నాం.. గేట్లు తెరిస్తే కాంగ్రెస్ ఖాళీ అవుతుంది. తాను షిండే అవుతానని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గతంలో గడ్కరీతో అన్నారు..ఆయన చెప్పింది వాస్తవమే., మా అధిష్ఠానంతో వెంకట్‌రెడ్డితోపాటుగా ఐదుగురు మంత్రులు టచ్‌లో ఉన్నారు.

- బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి

హైదరాబాద్, మార్చి 30 (నమస్తే తెలంగాణ): బీజేపీ అధిష్ఠానంతో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి టచ్‌లో ఉన్నారని, షిండే అవుతానని గతంలో గడ్కరీతోనే అన్నారని బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. తమ ఎమ్మెల్యేలను టచ్ చేస్తే 48 గంటల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలుస్తామని హెచ్చరించారు. మీడియాతో చిట్‌చాట్ సందర్భంగా బీజేపీకి చెందిన 8 మంది ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఇటీవల కీలక కామెంట్స్ చేసిన విషయం తెలిసిందే. మంత్రి వ్యాఖ్యలపై మహేశ్వర్‌రెడ్డి ఘాటుగా స్పందించారు. మంత్రి కోమటిరెడ్డి మతిభ్రమించి మాట్లాడుతున్నారని నిప్పులు చెరిగారు. బీజేపీ ఎమ్మెల్యేలు కోమటిరెడ్డికి టచ్‌లో ఉండటం ఏమోగానీ, ఆయన సొంత తమ్ముడు రాజగోపాల్ రెడ్డే ఆయనతో టచ్‌లో లేకుండా పోయారని ఎద్దేవా చేశారు. భువనగిరి ఎంపీ టికెట్ రాజగోపాల్ రెడ్డి సతీమణికి ఇస్తామని అధిష్ఠానం చెబితే వెంకట్‌రెడ్డి అడ్డుపడ్డారని ఆరోపించారు. అదీగాక తమ్ముడికి, మంత్రికి గొడవలు అవుతున్నాయని, అలాంటిది వేరే పార్టీ నేతలు వారితో టచ్‌లోకి ఎందుకు వెళ్తారని ప్రశ్నించారు. బీజేపీకి చెందిన ఏ ఒక్క ఎమ్మెల్యేకు ఇప్పటి వరకు అలాంటి చరిత్ర లేదని వెల్లడించారు. 'బీజేపీ ఎమ్మెల్యేలను › 7వ పేజీలో

### కాంగ్రెస్‌లోకి వద్దన్నందుకే నాపై తప్పుడు ఆరోపణలు

భాగ్యలక్ష్మి ఆలయం వద్ద ప్రమాణానికి సిద్ధమా?: కోమటిరెడ్డి › 7